బిందు సేద్యంతో అధిక దిగుబడి

ఉట్నూర్, జనవరి 11: బిందు సేద్యంతో అధిక దిగుబడి సాధించవచ్చని ఉట్నూర్ ఐటీడీఏ ఉద్యానవన శాఖ అధికారి గుడిమళ్ళ సందీప్ కుమార్ అన్నారు. శనివారం ఉద్యానవనాన్ని ఆదిలాబాద్ హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జామ తోటలో సాగు, కత్తిరింపులు చేసే విధానం, ఎరువులు, చీడ పీడల నివారణ, మొక్కలు ఉత్పత్తి వంటి విషయాలు, మామిడి మొక్కలు అంటుకట్టె విధానం, మునగ, కరివేపాకు, క్రోటన్స్ అలంకరణ, బిందు, తుంపర సేద్యం, పండ్ల తోటల నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ, అధ్యపకులు అశ్విని, చాణక్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వివరిస్తున్న పీహెచ్‌వో సందీప్

మానవ హక్కుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

ఎదులాపురం, జనవరి 11 : జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా నూతన కమిటీని శనివారం ఆదిలాబాద్‌లో ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు రహిల్ ఖాన్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంగారం, ఉపాధ్యక్షులుగా ముజీబ్, జాదవ్ రామారావు, సంయుక్త కార్యదర్శిగా నేతాజీ, అధికార ప్రతినిధిగా సాగర్ కొమ్మువార్, ప్రచార కార్యదర్శిగా దత్తును ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

పర్సువాడ(కే)లో మరమ్మతులు నోచుకోక మూలనపడిన ట్రాక్టర్, ట్రాలీ

మరమ్మతుకు నోచుకోని ట్రాక్టర్

ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం పర్సువాడ(కే)లో పంచాయతీ ట్రాక్టర్ మరమ్మతులు నోచుకోక మూలనపడి దర్శనమిస్తున్నది. దీంతో గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణ కరువైంది. చెత్తాచెదారాన్ని జనవాసాలు రోడ్లపై పడేస్తున్నారు. పంచాయతీకి నిధుల కొరత ఉండడంతోనే మరమ్మతు చేపట్టలేకపోతున్నామని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారు. ఇప్పటికైనా మండల శాఖ అధికారులు స్పందించి ట్రాక్టర్‌కు మరమ్మతు చేపట్టి, పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- నార్నూర్, జనవరి 11

ఇంటి బాట పట్టిన విద్యార్థులు

తన కూతురిని స్కూటీపై తీసుకెళ్తున్న తండ్రి

దస్తురాబాద్, జనవరి 11 : ప్రభుత్వం ఈ నెల 17వ తేదీ వరకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లోని కేజీబీవీలో విద్యార్థులు, తల్లిదండ్రుల సందడి నెలకొంది. శనివారం చివరి రోజు కావడంతో తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని తమ పిల్లలను ఆటోలు, బైకుల మీద ఇంటికి తీసుకెళ్లారు. కాగా ప్రభుత్వ పాఠశాలలకు, గిరిజన ఆశ్రమ పాఠశాలలకు శుక్రవారం నుంచే ప్రభుత్వం సెలవులను ప్రకటించిన విషయం తెలిసిందే. కేజీబీవీలకు ఆదివారం నుంచి సెలవులను ప్రకటించింది.

అనాథ బాలుడిని ఆవాసానికి అప్పగింత

విద్యార్థిని ఆవాసానికి అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు

భైంసా, జనవరి 11 : నిర్మల్ జిల్లాలోని సోన్ మండలం పాక్‌పట్ల గ్రామానికి చెందిన చరణ్ అనే విద్యార్థి తల్లిదండ్రులు చనిపోవడంతో వారి కుటుంబీకులు శనివారం పట్టణంలోని వివేకానంద ఆవాసానికి అప్పగించారు. ఇక్కడ ఆవాస నిర్వాహకుడు లింగా రెడ్డి, తదితరులు ఉన్నారు.

వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

ఉట్నూర్, జనవరి 11 : ఉట్నూర్‌లోని వినాయక్ చౌక్‌లో వడ్డె ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

హాస్టల్ భవన నిర్మాణానికి భూమిపూజ

ఉట్నూర్ రూరల్, జనవరి 11: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం సాలేగూడ గ్రామంలో చేపడుతున్న టీడబ్ల్యూపీఎస్ హాస్టల్ భవన నిర్మాణానికి శనివారం ఎంపీ నగేశ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీవీటీజీ ఏపీవో మెస్రం మనోహర్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జైవంత్‌రావ్, మాజీ సర్పంచ్ కళావతి, నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నర్సాపూర్ (జీ), జనవరి, 11 : నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ)లోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కేడీఆర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రాంకిషన్ రెడ్డి, సుభాష్ రావు, గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

తానూర్, జనవరి 11 : నిర్మల్ జిల్లా తానూర్ మండలం మహాలింగి గ్రామంలోని ఈగల రాజన్నకు చెందిన ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. శనివారం ఉదయం మేత కోసం వెళ్లిన ఆవు గ్రామ సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృతి చెందింది. ఆవు విలువ రూ 30 వేలు ఉంటుందన్నారు. పశువైద్యాధికారి గాడి రాజేశ్ పోస్టుమార్టం నిర్వహించారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే శిక్షలు తప్పవు

శ్రీరాంపూర్, జనవరి 11 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారణకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే శిక్షలు తప్పవని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేణుచందర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. పోలీసులు రోడ్డు సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడూ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు. తొందరపాటుతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని కోరారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్ఐ లక్ష్మీప్రసన్న, ఆటో డ్రైవర్లు, టాటా ఏసీఈ, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తానూర్: బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ కిరణ్ కుమ్రే

తానూర్, జనవరి, 11 : నిర్మల్ జిల్లా తానూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ తాడేవార్ విఠల్ మూర్తి అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కిరణ్ కుమ్రేవార్ పరామర్శించారు. ఆయన వెంట నిగ్వా మాజీ ఎంపీటీసీ దేవీదాస్, తాలూకా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు విఠల్, బీఆర్ఎస్ నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, దార్మోడ్ సుభాష్ ఉన్నారు.

కుంటాల, జనవరి 11 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం ఓలాలో వీడీసీ చైర్మన్ ఎగ్గాం నర్సింహులు సోదరుడు, మాజీ సర్పంచ్ సమత– వెంకటేశ్ మామ దేవుడు, మాజీ జడ్పీటీసీ విమల – గోకుల్ మామ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పార్టీ సోషల్ మీడియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, మాజీ సర్పంచ్ దాసరి కిషన్, ఉప సర్పంచ్ రమేశ్ ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నాగ్‌నాథ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్నూర్, జనవరి 11 : శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గాదిగూడ ఎస్ఐ నాగ్‌నాథ్ అన్నారు. శనివారం గాదిగూడలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న నిర్భయంగా సమాచారం అందించాలన్నారు. ఇక్కడ వైస్ మాజీ ఎంపీపీ మర్సివనే యోగేశ్, సీనియర్ నాయకుడు ఆడా రాజు, మాజీ సర్పంచ్ మెస్రం జైవంత్‌రావ్, మాజీ ఉపసర్పంచ్ దిగంబర్ ఉన్నారు.

ఆదివాసీ యువకులు క్రీడల్లో రాణించాలి

బోథ్, జనవరి 11: ఆదివాసీ యువకులు క్రీడల్లో రాణించాలని అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం బాబేర గ్రామంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సొనాల రామాలయ కమిటీ అధ్యక్షుడు జీవీ రమణ, గ్రామ పటేల్ మారుతి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, ఐటీడీఏ కోఆర్డినేటర్ సుశీల పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి పాటుపడాలి

నిర్మల్ అర్బన్, జనవరి 11: మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి సభ్యులందరూ పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. శనివారం నిర్మల్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఎంసీ లింగన్న ఆధ్వర్యంలో మున్నూరు కాపు ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అందుబాటులో జొన్న విత్తనాలు

భీంపూర్, జనవరి 11 : జాతీయ ఆహార భద్రత పథకం కింద రాయితీపై జొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని భీంపూర్ ఏవో వై శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు 4 కిలోల సుచిత్ర రకం జొన్న విత్తనాల బ్యాగుకు రాయితీపోను రూ.140 సూచించిన కేంద్రాల్లో చెల్లించాలని పేర్కొన్నారు. యాసంగిలో జొన్న వేసే రైతులు సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని సూచించారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

పెంబి, జనవరి 11 : భర్త మద్యానికి బానిసై ఇంట్లో తరచు గొడవ పెడుతుండడంతో మనస్థాపం చెంది భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన నిర్మల్ జిల్లా మందపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఇన్‌చార్జి ఎస్ఐ హన్మాండ్లు తెలిపిన వివరాల ప్రకారం.. మందపల్లి గ్రామానికి చెందిన తలారి రాజన్న మద్యానికి బానిసై ఇంట్లో తరచు గొడవ పెడుతుండడంతో మనస్థాపం చెందిన అతని భార్య తలారి దేవక్క (54) 5వ తేదీన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు నిర్మల్ ప్రైవేట్ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. శుక్రవారం రాత్రి డిశ్చార్జి చేసుకొని ఇంటికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సమస్యలతో..

భైంసాటౌన్, జనవరి 11: నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన ఇరగదెండ్ల బాలుబాయి (46) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ మాలిక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... బాలుబాయి కొద్ది రోజులుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నది. మానస్థాపానికి గురై ఆమె శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రపోయాక ఇంట్లో ఐరన్ రాడ్‌కు చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త నాగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఒక కూతురు ఉంది.

ముగ్గుల పోటీలు

నిర్మల్ అర్బన్, జనవరి 11: నిర్మల్‌లోని శ్రీనగర్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో సఖీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీలోని మహిళలందరూ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో సంక్రాంతి పండుగ. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టి పడేలా యువతులు ముగ్గులు వేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం కోఆర్డినేటర్ శ్వేతరాణి, పారామెడికల్ అసిస్టెంట్ సవిత, కాలనీ మహిళలు పాల్గొన్నారు. అలాగే రాంనగర్ కాలనీలో ప్రగతి శీల మహిళా సంఘం, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు.

ఎదులాపురం, జనవరి 11: ప్రయాణికులకు మరింత చేరువయ్యేల ముగ్గుల పోటీలు నిర్వహించామని ఆర్టీసీ డీఎం కల్పన అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం ఆదిలాబాద్ బస్టాండ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రయాణికులతో పాటు మహిళ ఉద్యోగులు, వారి పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

ఎదులాపురం: ఆర్టీసీ బస్టాండ్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న కరెస్పాండెంట్ ప్రమోద్ రెడ్డి

బోథ్, జనవరి 11: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం ధన్నూర్(బీ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఆదిలాబాద్‌లోని రేజోనెన్స్ వరల్డ్ స్కూల్ కళాశాల కరెస్పాండెంట్ ప్రమోద్ రెడ్డి శనివారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన ప్రమోద్ రెడ్డి తన వంతుగా పాఠశాల అభివృద్ధి కోసం రూ.10 వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల శంకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో మావల మాజీ సర్పంచ్ రఘుపతి, రమణగౌడ్, అల్లం సాయికృష్ణ, శ్రీహరి బాబు, సురేశ్ వైద్య, శ్రీనివాస్ గౌడ్, అప్పాల శ్రీనివాస్ రెడ్డి, భవాని ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడి పందేల నిర్వాహకుల బైండోవర్

కన్నెపల్లి, జనవరి 11 : మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన కొంత మంది గతంలో కోడి పందాలు నిర్వహించి పట్టుబడగా వారిని శనివారం కన్నెపల్లి ఎస్ఐ గంగారాం బైండోవర్ చేశారు. చంద్రగిరి రాజేశ్, కారం సంతోష్ అనే ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు

ఇంద్రవెల్లి, జనవరి 11 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు కోతకు గురైన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపడుతున్నారు. శనివారం ఐటీడీఏకు చెందిన అధికారులు గుంతల్లో మొరం పోసి మరమ్మతు పనులు చేశారు. నాగోబా జాతర పురస్కరించుకుని బీటీ రోడ్డుకు మరమ్మతు పనులు చేయిస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. వర్షాల కారణంగా కోతకు గురైన కాలువలతో పాటు రోడ్డును గుర్తించి ఏర్పడిన గుంతల్లో మొరం వేసి మరమ్మతులు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

ముత్నూర్ నుంచి కేస్లాపూర్ బీటీ రోడ్డుకు అనుకొని ఏర్పడిన గుంతల్లో నింపిన మొరం

PUBLIC NOTICE
General public are hereby informed that my client **M/s. Shriram Finance Ltd, Branch: Bhainsa** had agreed to accord Loan to Atikem Santosh Goud S/o. Atikem Sainath Goud, Age 25 Yrs, Occ: Business, R/o. 1-2-40, Bhattigalli, Bhainsa town of Nirmal District by mortgage of the schedule referred property of Atikem Sainath Goud S/o. Atikem Hanma Goud. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan my Mortgage of the schedule property. Hence this notice.
SCHEDULE OF THE PROPERTY
All that the Tiles House No.2-1-16 (Part) admeasuring 3576.75 Feets, equal to 397.41 Sq.Yds equal to 332.28 Sq.Mtrs and Plinth area Ground Floor 484.18 Sq.fts and First floor 484.18 Sq.fts situated at Bhatti Galli (Hajam Galli), Bhainsa town and Mandal, Nirmal District, within the limits of Municipality Bhainsa, under the jurisdiction of Registration Sub Dist. Bhainsa Registration District Adilabad.
Boundary as: East: House of Vinayaka Rao Naik, **West:** Open Place of B.Vamshi Krishna & Way for house, **North:** Existing House of N.Sarojana & Way for Houses, **South:** House of Rajaram Patel & House Channappa
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

PUBLIC NOTICE
General public are hereby informed that my client M/s. Shriram Finance Pvt. Ltd. Nirmal agreed to accord loan to Sri.Kadamanchi Gangadhar, S/o. Adellu, 45 years, Occ: Business, R/o. H.No.8/2/3/B, Padmavathinagar in Khanapur Mandal, District Nirmal, Telangana State by mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7days** of this notice. The objections are raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.
SCHEDULE PROPERTY
The open plot No.25, lies in Survey No.140, admeasuring total area 40' x 50' = 2000.00 Sq.fts = 222.22 Sq.Yds = 185.8 Sq.mtrs, situated at Thimmapur Village, Municipality Khanapur, District Nirmal, Telangana State.
North: Land of Ebhid Dhurgaiah, **South:** 16' Wide Road, **East:** Open place of G. Gangaram. **West:** Land of MD.Jamal.
Sd/- DR.S.LINGAIAH, Advocate
H.No.1-3-124/44, Gollapet Street, Nirmal Town and District
Cell: 9912604136

గ్యాస్ బుడ్డి దొంగలు అరెస్టు

ఎదులాపురం, జనవరి 11 : ఆటోలో ఉన్న గ్యాస్ బుడ్డి దొంగతం చేసిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్‌లోని చిల్కూరి లక్ష్మీనగర్‌కు చెందిన తాజ్‌మియా శుక్రవారం తన ఆటోలో గ్యాస్‌బుడ్డి, ఫ్లెక్సీకి సంబంధించిన రోల్‌ను అంబేద్కర్ చౌక్‌లోని నవదుర్గ ఫ్లెక్సీ షాపులో యజమానికి రోల్‌ను ఇచ్చి 15 నిమిషాల తర్వాత బయటకు వచ్చాడు. ఆటోలో ఉన్న గ్యాస్ బుడ్డి కనిపించలేదు. దీనితో వన్‌టౌన్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం ఠాకూర్ హోటల్ సమీపంలో ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పంజాషాకు చెందిన షేక్ ఉస్మాన్, కొలిపురాకు చెందిన సయ్యద్ ఇర్ఫాన్, మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన కాంబ్లే శివను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. వారి వద్ద నుంచి దొంగలించబడిన గ్యాస్ బుడ్డిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

అడెల్లి రోడ్డుకు మరమ్మతులు

బోథ్, జనవరి 11: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని రఘునాథ్‌పూర్ అటవీ ప్రాంతం గుండా వెళ్తున్న అడెల్లి రోడ్డు ఘాట్ ప్రాంతంలో శనివారం ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. 700 మీటర్ల పాటు మిగిలిపోయిన ఉన్న రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రెండు రోజుల క్రితం ఈ రోడ్డు గుండా ఎంపీ నగేశ్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రోడ్డు భవనాల శాఖ ఉన్నతాధికారులను కోరారు. స్పందించిన వారు రెడ్ గ్రావెల్ పోయిస్తున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు దూరంకావడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు అడెల్లి పోచమ్మ ఆలయానికి వెళ్తున్న భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

అడెల్లి రోడ్డుపై పోసిన గ్రావెల్ చూస్తున్న గ్రామస్తులు

పరిసరాల పరిశుభ్రతపై కళాజాత ప్రదర్శన

ఎదులాపురం, జనవరి 11 : ఆదిలాబాద్ రూరల్ మండలం అంకాపూర్ గ్రామంలో రోడ్డు భద్రత, పరిసరాల పరిశుభ్రతపై తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శనివారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. తమ ఆటాపాటల ద్వారా అంటు రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతా నియమాలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి

దండేపల్లి, జనవరి11: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కన్నెపల్లిలో గల శ్రీ వెంకటేశ్వర కాటన్ మిల్లులో పని చేస్తున్న గాయకాంబ్లే శుద్ధోధన్(38)ట్రాక్టర్ ఢీ కొని మృతి చెందాడు. దండేపల్లి ఎస్ఐ ఉదయ్‌కిరణ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన గాయకాంబ్లే శుద్ధోధన్(38) మూడేళ్లుగా కన్నెపల్లిలోని మిల్లులో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గత నెలలో ఇదే మిల్లులో అదే గ్రామానికి చెందిన బాలేరావ్, సోన్‌కాంబ్లే కిరణ్, అశ్వజిత్‌తో కలిసి పని చేస్తున్నాడు.



గాయకాంబ్లే శుద్ధోధన్(ఫైల్)

ట్రాక్టర్ డ్రైవర్ సోన్‌కాంబ్లే కిరణ్ మిల్లుకు సంబంధించిన ట్రాక్టర్‌తో అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి శుద్ధోధన్‌ను ఢీ కొట్టడంతో చాతిలో బలమైన గాయాలయ్యాయి. గమనించిన చుట్టు పక్కల వారు సమీపంలోని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. భర్త శుద్ధోధన్ మరణానికి కారణమైన సోన్‌కాంబ్లేపై చట్టరీత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని భార్య ఉషాత్తే ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కీటక జనిత వ్యాధులకు దూరంగా ఉండాలి

మంచిర్యాల అర్బన్, జనవరి 11: కీటక జనిత వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, వాటికి దూరంగా ఉండాలని మంచిర్యాల కిటక జనిత వ్యాధుల ప్రోగ్రాం అధికారిణి అనిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంసీసీలో గల అంబేద్కర్ కాలనీలో కిటక జనిత వ్యాధుల విభాగం, పాత మంచిర్యాల పట్టణ ఆరోగ్య కేంద్రం సమన్వయంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అనిత మాట్లాడుతూ దోమకాటుతో మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, బోదకాలు, మెదడువాపు వ్యాధులు వచ్చే అవకాశముందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని పలు సూచనలు చేశారు. అనంతరం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వో అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అడవుల రక్షణ అందరి బాధ్యత

పెంచికల్ పేట్, జనవరి 11 అడవుల సంరక్షణ మన అందరి బాధ్యత అని డిప్యూటీ రేంజ్ అధికారి జమీల్ అహ్మద్ అన్నారు. శనివారం మారుమూల గిరిజన అటవీ ప్రాంత గ్రామాలైన మేరగూడ, కమ్మర్‌గాం గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిలో జరిగే అగ్ని ప్రమాదాల కారణాలు, నివారణ చర్యలు, పులి సంచారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అడవులు సమృద్ధిగా పెరిగితేనే సమతుల్య వర్షపాతం నమోదై రైతులకు పంటలు పండుతాయని తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్లూర్ బీట్ అధికారి సతీశ్, కమ్మర్‌గాం సెక్షన్ అధికారి జగన్మోహన్ గౌడ్, బీట్ అధికారి విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ మధునయ్య గ్రామస్తులు బాపు, బాపురావ్, యానిమల్ ట్రాకర్స్ రాజు, రామయ్య, నందు తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జనవరి 11: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టుకి ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 11 నుంచి 17 వరకు ఆసిఫాబాద్‌లోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో కోచ్ అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహించే కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసుందర్, రమేశ్ తెలిపారు. శనివారం ఈ కోచింగ్ క్యాంప్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగు క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్ అరవింద్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు జంగు